శ్రీ వీరరాజు శతకము

13044

శ్రీరస్తు

శ్రీవరదరాజ పరబ్రహ్మణేనమః

శ్రీవరదరాజశతకము.

ఇది

శ్రీ భగవద్భక్తులు [illegible]

పామర పండితుల కత్యంతోప యుక్త[illegible]ముల

ఓరంజిపాఠ బాలికాపాఠశాల

ప్రధమోపాధ్యాయుడగు

ఏగసిరి వెంకటపతిచే

రచియింపబడినది.

పబ్లిషరు

యినుకొండ వెంకట్రాజు.

నగలక్ష్మీ బుక్ డిపో, ఇన్నీసుపేట, రాజమండ్రి.

రాజమండ్రి కందుల సూర్యారావు బ్రదర్సువారి

రామమోహన ముద్రాశాల యందు

ముద్రితము.

1936

శ్రీరస్తు.

శ్రీ వరదరాజశతకము.

శ్రీలకు మూలమై చెలగు శీలరమామణిలోల వేణుగో
పాల యశోదబాల రఘుపాల మహాద్భుతలీలమేల నీ
జాలమదేల నేల మదిచాల కుతూహల నీలవర్ణ భూ
పాల యశోవిశాల సురపాలన శ్రీవరదా మహాప్రభో. 1

చదువరి వంశసంభవుడ సద్గుణయత్రిమునీశు గోత్రుడన్
ముదితయు వెంకమాంబ తనమూర్తియు రంగన పుత్రుడారయ
న్విదిత భవత్ప్రసాదమున వెల్గెడి వేంకట నామధేయుడ
న్ముదముగ జెప్పుపద్యముల మోదిత శ్రీవరదా మహాప్రభో. 2

దినమును నీదయామృతము దివ్యఫలంబని యెంచిభక్తియు
న్ఘనమువహించ నీదు శతకంబు రచించితి దేవనాథ నా
వినయము పూర్ణమై చెలగువిన్నపమెల్ల ముదంబుగా జెవి
న్వినిమరి సత్ఫలంబొసగు వేగమె శ్రీవరదా మహాప్రభో. 3

మించినవాడగాను నినుమేలని యెంచి నుతించి వచ్చితి
న్కాంచిపురంబు నేలికలకాలము సాధులగాచి ప్రీతిగా
వించి చెలంగు నాధుడవు వేల్పులపాలిటి సొమ్మునీవె భా
వించి ముదంబొసంగుమని వేడితి శ్రీవరదా మహాప్రభో. 4

లోకచరాచరంబులకులోని వసించి కృపాసముద్రుడై
శోకములెల్ల బాపి బలుసొంపు కుతూహలమొందిమేలుగా
చేకొను నీపదాబ్జములసేవ ప్రభావముగాదె నిత్యము
న్నాకపురీశగావు మెడబాయక శ్రీవరదా మహాప్రభో. 5

నవరసముల్చెలంగ రఘునాయకుడై భువినేలిదుష్టుల
న్దవిలిరణంబుల న్దునిమి తాపసవర్గము సంతసించు నీ
నవరణజెప్ప నాదరమె చయ్యన గాచిముదంబొసంగినా
భవములు బారదోలు మిక పండిత శ్రీవరదా మహాప్రభో. 6

మేలొనరించ నీవె నినుమించినవారు జగానగాననీ
పాలువిధేయుడైన నను పాలనసేయు కృపాపయోధియా
వేళకృతాపరాధుడ వివేకులీనుడటంచు యెంచి న
న్నేలుటమానవాదు మహినేర్పరి శ్రీవరదా మహాప్రభో. 7

గోపకులాబ్ధి చంద్రవరగోపకుమారులగూడి గోవుల
న్మేపివిరించి నిన్బొగడ మెప్పువహించి దలంచినీదయా
జూపువిశేష మందుగల శోభనలాభమొసంగి వేగనా
పావముదోలిగావు సులభంబుగ శ్రీవరదా మహాప్రభో. 8

కుంతికుమార వర్గములు గోరి నుతింపగ్రహించినంతట
న్చింతనెయుండి నిర్జరులుజేయన వారలవృద్ధిజేయు నీ
వెంతపరోపకార ప్రభువేదమొకుంగు భవత్ప్రతాపము
ల్చింతనజేతునయ్య దయజేయుము శ్రీవరదా మహాప్రభో.

పలినమూర్తి నీవనుచు యెంచి పదాబ్జము నమ్మి గొల్చెద
న్నేలునొసంగు తక్షణము మెప్పులకుప్పవు లోకమంతయు
న్పాలనజేయు రక్షక శుభంబులొసంగు చరిత్రమిత్ర నీ
కేల పరాకు గావనను కేశవ శ్రీవరదా మహాప్రభో. 10

వీరుడవైన నల్దెసలు వెల్గజయించు ప్రతాపమొంది పొం
గారు బలాఢ్యుడైన విశిఖంబులపాణియునైన నీదయా
పారము కింత లేక రఘుయుశాలియనందగు పేరు గల్గు నే
కారణకర్తవన్నిటికి గావుము శ్రీవరదా మహాప్రభో. 11

దశరథ రాజు నిన్గొలిచి ధర్మకుమారులు నల్వురొందె గా
వెసభవదీయ నద్భుతము వేల్పులు మెచ్చి నుతించునట్టి నీ
కుశలదయా విశేషముల గొప్పయు జెప్పగ నెంతవాడ నా
దెనకరుణించి గావు విజితేంద్రియ శ్రీవరదా మహాప్రభో. 12

నీదు చరిత్ర మీ భువియు నీరజబాంధవుడిందు తారక
ల్వేదములుండుదాక రఘువీర కులాంబుధి చంద్రుష్ఠిముదం
బొందగబుట్టి వెల్గితివి భూరమణుండవు నాదు కోరిక
ల్జెందిసుఖంప జేయుమిక చేకొని శ్రీవరదా మహాప్రభో. 13

నేరములెన్ని జేసి జననిందల బొందెడి జన్మమెత్తితి
న్సారములేని జన్మమిది సారసనేత్ర పవిత్రమిత్ర నీ
భారము నాదు కష్టములు బారగదోలి ఫలంబొసంగుమా
వేరెవరయ్య రక్షకులు వెండియు శ్రీవరదా మహాప్రభో. 14

ఇచ్చినదాతనీవె మదిమెచ్చి హితంబుగనాదుశక్తియు
న్మెచ్చిక సర్వము న్దెలిసి మంచిదెయిప్పుడు దీసివేయుట
ల్సచ్చరితుండవీవు ఘనసాధనమూర్తివి గానయింపుగ
న్వచ్చి కుతూహలంబొసగు వందిత శ్రీవరదా మహాప్రభో. 15

నమ్మితినామనంబున జనార్దన నీదుపదారవిందము
ల్నమ్మిక చిత్తగించి సుగుణంబున సత్కృపజూచి మెప్పుగా
కొమ్మువిధేయుడైన ననుగొబ్బునగాచి ఫలంబుబొంద రా
నిమ్ముయశోవిశాల రమణీధర శ్రీవరదా మహాప్రభో. 16

గలవని యెంచి గొల్చితి జగంబుననాదు లిలాపమంతయు
న్దెలిసికృపాసముద్రమున దేలనొనర్చి మదీయకోరిక
ల్గలిగి సుఖింపజేయుటకు కర్తవుజూడగ నత్యమీదర
న్బలరిపుదానవ ప్రముఖభంజన శ్రీవరదా మహాప్రభో. 17

ఏనుభజింపసత్పదములిచ్చిన బుద్ధిక్రియనున్మదంబుగ
న్నూనిలిఖించితి న్విజయభూరమణుండవు చిత్తగించి నా
మానముగాచి సత్ఫలముమానకనిచ్చి హితంబొనర్చుమా
నూనశరాత్రి యాజనకసుందర శ్రీవరదా మహాప్రభో. 18

కలతలుబెట్టగావలదు కామితమెల్ల నొసంగునాధనే
పలుమరు వేడుకొంటి పదపద్మయుగంబుల బ్రోవగావలె
న్గులుకుమితారి ద్రౌపతికి కోరికలిచ్చినమాట్కి నీదయా
తిలకవిశాలనేత్రములదీప్తిని శ్రీవరదా మహాప్రభో. 19

కృపగలదేవుడంచు నినురూఢిగనమ్మితి దిక్కునీవె నా
సఫలమొసంగు సద్గుణవిశాల ప్రభావచరిత్రమిత్ర మా
తపజపయోగదానములు ధర్మముజేయ నశక్తుడైతి నీ
శుభకరవీక్షణంబులచె జూడుము శ్రీవరదా మహాప్రభో. 20

శుభములొసంగునాథుడవు శోభనమూర్తివటంచుసత్కవు
ల్విపులతవృత్తిగీతముల వేడ్క నినున్గొడియాడదృప్తుడై
సఫలములిచ్చిగాచితివి చయ్యనదీనశరణ్యాగణ్యనే
చపలుడగానబ్రోవు సురసన్నుత శ్రీవరదా మహాప్రభో. 21

కరిమొరనాలకించి మరిగాచితి వందురు తక్షణంబున
స్థరవరభక్తవత్సల సుదారగుణాకర నీపదాబ్జము
స్థిరముగ నమ్మిగొల్చెదను ధీనిధనావెసజూచినీదయా
కరమతి నేలికావుము జగంబున శ్రీవరదా మహాప్రభో. 22

కలతలమాన్పి గావుమని గట్టిగ నేమొరబెట్టిజెప్పితి
న్కలతలవృద్ధి జేయుటకు కారణమేమొ యెఱుంగలేను నా
కలతలు నీవెఱింగినదెగాన తిరంబునశింపజేయుమా
కలతలనాశకారి దళకర్తవు శ్రీవరదా మహాప్రభో. 23

ధనమభివృద్ధి యీకవినిదప్పక మర్త్యులకెల్లజూడగా
ఘనమధికంబుగల్గు నిదిగానవె పాలనమూర్తి నీవె నా
మనవిని చిత్తగించి ననుమానము లేక ఫలంబులిచ్చి యీ
తనువునుగావు మయ్య వరదాతవు శ్రీవరదా మహాప్రభో. 24

పలుమర వేడుకొంటి భవబంధ విమోచన పద్మలోచనా
తిలకచరిత్ర యీభువన దేవుడు నీవెమదీయపాపము
ద్రోలగ భవత్పదాబ్జముల ధూళియొసంగి కృతార్థు జేయుమా
చెలగు కృపాపయోధి సురసేవిత శ్రీవరదా మహాప్రభో. 25

జేసితిపాపమీభువిని జేసితి పెద్దలనింద పొందు నే
జేసితియన్య దారలను జేసితి దుష్టులచెల్మి జూడ నే
జేసినదప్పుల న్దలచి జేయకు శిక్షరమావినోదనే
జేసెదనయ్య నీభజన శీలుడ శ్రీవరదా మహాప్రభో. 26

దాతవటంచు నమ్మితి సుధాకర ధారణమిత్ర పంచస
ద్భూతములెల్ల నీవెనినుఁబొందు చరాచర మద్భుతంబుగా
నాతలితండ్రి బంధు జననాథుడు నీదుపరాకు మానినీ
చేతినిబట్టి బ్రోచిదయ జేయుము శ్రీవదా మహాప్రభో. 27

సాగరకన్య నాజనని చయ్యననీకడ కేగుదెంచి న
న్నేగిరమేలిగావుమని విన్నప మొక్కటియిచ్చి జెప్పగా
నీగతి చింతవాతబడి నీల్గకనాదెస జూచిబ్రోవుమా
భోగమొసంగి సత్కరుణ భూషణ శ్రీవరదా మహాప్రభో. 28

దశమగు వేషముల్ వినిదాలిచి భక్తులపాలికష్టము
ల్వాసజెడి బారదోలితివి వేల్పులు సంతసమొందగాను నా
దెసదయ జూచి యీకలతదీర్పుము పాపవినాశకేశవా
కుశలమొసంగు రక్షకుడ గోరితి శ్రీవరదా మహాప్రభో. 29

పరమదయా స్వరూపుడని పల్మరు నేమొరబెట్టుకొంటి నీ
కరుణము నన్నుగాచుటకు ధర్మప్రభుండవు భక్తవత్సలా
వరసగుణానుకూలమగుసత్ఫల మిచ్చిబిరానవచ్చి నా
వెరపుకృశింప జేయుమిక వేడితి శ్రీవరదా మహాప్రభో. 30

పాపసమూహ సంహాణ భక్తవరాయణ గోగణంబులు
న్గోపకుమార వర్గములగూడి శుభంబుగనేలి నీదయ
న్జూపిచెలంగు నద్భుతము చోద్యముగాదె మదీయచింతన
ల్బాపియొసంగు సత్ఫలము బాగుగ శ్రీవరదా మహాప్రభో. 31

ఎంచకరాని ప్రేమమున నేవెస నీదు పదారవిందము
ల్మెంచినదేది లేదనుచు మేలుగ గోరినుతించు వాడ నీ
మంచిప్రియా ।పసాదమనుమానము లేక నొసంగుమయ్యనా
సంచితఖర్మము ల్డొలగచయ్యన శ్రీవరదా మహాప్రభో. 32

పరమదయానిధీయనుచు భావమునందిడి నేనుతించెదీ
న్మరువక నీప్రియుంబొలుక మన్ననజేసి హితంబొసంగుమీ
కరుణము సారసాక్షుడవు ధర్మమెరుంగుప్రభావ దేవని
న్థిరముగ నమ్మివాడ మరిదిక్కని శ్రీవరదా మహాప్రభో. 33

నమ్మినవారిలో నెవరునాశముబొందిరి భూమియందునా
నమ్మకలేమిజేసెదవొ నాథ పరాత్పరపాహిపాహి నే
నమ్మియొసంగు విన్నపమున నలసారమెరింగిబ్రోవుమా
నమ్మితినీపదద్వయము నాపతి శ్రీవరదా మహాప్రభో. 34

నాదుకళేబరంబునకు నాథుడవై నివసించియుండి స
ద్బోధనజేయు నావిధముబూని చరించితిగాదె నిత్యము
న్భేదమదేల నాయెడల బిలిచియొసంగుము సత్ఫలంబిలన్
భూధలతాళజాలనిక పండిత శ్రీవరదా మహాప్రభో. 35

ఇలసరివారు నన్నులకనెంచ కొనర్చుటనీతిగాదు నీ
వలనవిధింపనీ భువినివచ్చిచరించెడి వాడగాన నా
ఫలము ఝుయుంబులొందుటకు పాలనసేయుము బాలలీలగో
కులతిలకాన్వయాభరణ కూరిమి శ్రీవరదా మహాప్రభో. 36

పలుమరువేడనిచ్చినది పావనమూర్తివి నీవెగాదె నే
తులువనటంచుయొంచినది తూలగజేసితివో కృపాకరా
తిలకులిట్లొనర్చుదురె ధీనిధిపుంగవ మేలుగాదు నా
కలతలు దీర్పనీవెగతిగన్గొను శ్రీవరదా మహాప్రభో. 37

చిక్కులచేతగుందితివిజేశప్రకాశ రమేశ కానలో
రెక్కలులేనిపక్షిగతి రేయిపగల్గలకాలమెల్ల నీ
పక్కబలంబుచేత ననుబట్టిహితంబుగ నేలవయ్య నే
పెక్కువిధంబువేడితిని పేర్మిని శ్రీవరదా మహాప్రభో. 38

వేదనదీర్చుదాతయని వేమరునిన్గొని కూడివేడితి
నోమ్మదమొసంగమెంచిన ప్రమోదముగాదు త్రిలోకసుందరా
భేదమొనర్చరాదు ధరబిడ్డలనేరము లెంచన్యాయమా
నీదుపదంబు లాశ్రితుడనేలుము శ్రీవరదా మహాప్రభో. 39

ఎవ్వరిసత్కృతాత్మములచే నొకపూరుషజన్మమొందితి
న్నెవ్వరినిత్యపోషణము నేనిటువర్ధిలకారణంబిల
న్నెవ్వరిదిక్కు నీవెగద వింతగజూచుట మేరగాదు యిం
కెవ్వరుదెల్పుమయ్య మదికింపగు శ్రీవరదా మహాప్రభో. 40

పెన్నిధిగన్న పేదక్రియ పేర్మినుతించెద నీదునామము
ల్కన్నడ సేయరామకడకన్నుల జూచిప్రియంబు చేతనా
విన్నప మాలకించి మదివైభవ మొప్పగ సత్కరించి బే
రొక్కన్న ఫలంబొసంగు మరిగోరితి శ్రీవరదా మహాప్రభో. 41

కోరికలిచ్చుదాత యనిగోరి భజంచితి రేబగళ్లునా
నేరము లెంచగా వలదునీదయచేత మదీయనీప్సితం
భారసియిచ్చి నేలు పరిపాలనమూర్తివి నీవుగాననా
ఘోరభవంబుదీర్చి మరిగొబ్బున శ్రీవరదా మహాప్రభో. 42

బెగడెదభీతుడై మదిని వాసవవందిత కూర్మిచేత నా
పగతుం లెల్ల శోషణవిభవ్యతరంబ భయంబొంసగుమా
నిగమచరాచరంబులకు నిర్జరకోట్లకు మూలకారణా
తగుదువునన్నుబ్రోచుటకు తథ్యము శ్రీవరదా మహాప్రభో. 43

పందియ మేలచాలబడు సంకటమెల్ల నెరుంగునాథుడై
వందితుడై చెలంగి భవవార్ధము నింగిదరాతలంబునన్
నిందితుడైన నామనవినిమ్మతి నీ చెవిబెట్టిగోరిక
లెందవరంబులిచ్చి దయజేయుము శ్రీవరదా మహాప్రభో. 44

దీనజననాను కూలుడవు దివ్యసరోజదళాయ తాక్షనా
మానముబోయి ప్రాణమిక మానకబొంది నియుండబాడియే
గానవిలోల ప్రాణమునకంటెను మానముగొప్పదయ్యు స
న్మానమునిల్వనేలు మికమాధవ శ్రీవరదా మహాప్రభో. 45

చేతికినిచ్చి దానిలెవిజేసితిమయ్యు యిదేటి చోద్యమో
పూతదొలంగు మాట్కిదయ భూషణ కారణమేమొగాని ప్ర
ఖ్యాతివహింప నీవఖిలయాపదబాపి హితంబొనర్చుమా
నాతలితండ్రి నీవెయని నమ్మితి శ్రీవరదా మహిప్రభో. 46

సకలము నీవెరుంగుదువు సాధ్యముగాదు నెరుంగ నేరికి
న్రికమునగోచరంబు మదిరంజిలుశక్తి మపారమీధర
న్సుఖములు దుఃఖముల్నొసగుసూత్రము నీదెమహానుభావమా
నకనన్బ్రోవ నవెగతినాయక శ్రీవరదా మహాప్రభో. 47

నీదయ నాయెడన్గలిగినిత్యము గోర్కెలొసంగుమంటి నీ
మోదమునాదు భాగ్యములు మూలమెరింగిన తండ్రినీవె నా
మీద ప్రియంబుగల్గినను మేలుగ నేలికృతార్థజేయ నీ
పాదములాశ్రయించితి కృపామతి శ్రీవరదా మహాప్రభో. 48

సాధులరక్షణార్థమును సంపదనీయెడ నిండియుండ నీ
పాదసరోజయుగ్మముల పారభవంబులు బారదోలు న
న్సోదరభావము ల్జెలగజూచితిరంబుగ నీప్రసాద స
బద్బోధనసత్ఫలంబొసగు పుణ్యము శ్రీవరదా మహాప్రభో. 49

మతిగలవాఁడగాను బతిమాలితినిత్యము నీదయామృతం
బతిమహిమంబుగల్గినది బంధచయంబు దొలంగజేయునే
సతతము వేడుకొంటి దయసాగర పాపహరాముదంబున
న్నుతితుని జేసిగావు నిజబంధుత శ్రీవరదా మహాప్రభో. 50

నీటిని దేలుబుగ్గవలె నీల్గెడికాయము పెంచుచుంటి నా
నాటికినీదలంపుమది నాటక ప్రాకృతమందు మూల్గియుం
కేటికినాశమాతనువు కీలెరిగించిముదంబొసంగు నా
మేటివి నీవెగాదె భువిమేలగు శ్రీవరదా మహాప్రభో. 51

కాయమువ్యర్థమాయె బలుకాకితెరంగున బాలిమూర్ఖుడై
మాయప్రపంచభోగముల మానకగోరివసించియుంటి నీ
సోయగమైచెలంగు ముఖసుందరమొంచి నుతించనైతి నీ
న్యాయక బ్రోవనీవెగతి పావన శ్రీవరదా మహాప్రభో. 52

ఇలసుఖభోగమొంద జగమింపగుగోధన ధాన్యసంపద
ల్చెలగు విశాలగేహములు జేరిన భూషణ మంబరంబులు
న్గలుగనొసంగు వారెవరు కారణభూతుడు నీవెదేవయిం
పలరుచునన్ను బ్రోవతగు బాంధవ శ్రీవరదా మహాప్రభో. 53

ఖచరులు భూచరుల్జలని కాయులు నాకసవాసులందరు
న్వాసభవదీయ సత్కరుణవెల్గు సుధంబది గ్రోలిసంపద
ల్పసగలవారలై యునికిపట్టున భోగము బొందిరయ్య నా
దెసదయజూచిగావు మిక దేవుడు శ్రీవరదా మహాప్రభో. 54

జలధరదేహము న్విజయశంఖము చక్రములున్ధరించి యిం
పలరవిధేయుల న్మిగులపాలనజేయు కరంబులంద ము
ల్కులుకుచువచ్చు లక్ష్మికుచకుంకుమ పూతవిలాసనంపద
ల్చెలగముదంబు నేలునను జేకొని శ్రీవరదా మహాప్రభో. 55

మలయజగంధి నీరమణిమర్మ మెఱుంగు నటంచు నీవు దా
బిలిచి విశాలవక్షమున బెట్టిప్రియంబుగ ముద్దులాడుచు
న్జెలగు భవత్ప్రితాపముల జెప్పనశక్తుడ నేలునీకృప
న్తిలకమహానుభావ కడుదీనుడ శ్రీవరదా మహాప్రభో. 56

నల్లని దేహకాంతి నయనంబులచందము లిందొనర్చు నీ
తెల్లనిబొట్టువర్ణముల దీప్తికిరీటముకూలనుద్భృతం
బుల్లమునంతసంబొదవు భూరమణా ననుగానలేక యీ
పల్లమునందు ద్రోయనిదిభావ్యమె శ్రీవరదా మహాప్రభో. 57

సారననేత్ర మిత్రభవసాగరమందున మగ్నుడై ననే
జేరభవత్ప్రసాదమును సేవయొసంగి శుభంబులొంద నీ
దారియుజూపిగావుసను దండముదండము దేవదేవ ని
న్గోరినుతింతునెల్లపుడు కూరిమి శ్రీవరదా మహాప్రభో. 58

రమణిమనోభిరామ జయరామ సనాతననామ రావణా
ధమకులభీమ హేమతనుదామ జితేంద్రియకామవామనా
విమలదయాబ్ధిసోమ రణవీరచయంబులనేమ నీదయా
రమణతనీప్సితంబొసగు రాజవు శ్రీవరదా మహాప్రభో. 59

ఘనమగు నీప్రభావములు గన్గొననాతరమా రమాప్రియా
మనవిని చిత్తగించి నవమానసమూహము సంహరించి నీ
యనుపమశక్తి జూపి విజయంబులొసంగుము వేదవేద్య నే
వినయముతోడ వేడితిని వేమరు శ్రీవరదా మహాప్రభో. 60

నమ్మితినెల్ల కాలముల నాప్రియతల్లియు తండ్రివర్గము
ల్సమ్మతమైన నేస్తకుల జాలము నీవె యటంచు వేడి నే
నిమ్ముగనిచ్చు విన్నపము నెల్ల ముదంబుగ జూచి సత్ఫలం
బిమ్ము సదానుతింతు భవభేదన శ్రీవరదా మహాప్రభో. 61

ఇచ్చినదాత నీవనుచు నెంచి కుతూహలమొంది గొల్తు నీ
సచ్చరితంబులన్బొగడ జాలినవాడనుగాను క్రోధమ
న్రిచ్చను గెల్చి నీదుపదరాజ్యము బొందుమదీయ భాగ్యము
న్రచ్చటలొందగావు జగమోహన శ్రీవరదా మహాప్రభో. 62

మరువక నెల్లకాలముల మంచి భవత్సుముఖంబు నందు నే
తిరముగ నిల్చిగొల్చితిని తీవ్రము నాభవజాల మన్నియు
న్సురుచిర శారదోలి వరసూరిజనంబుల నేలుభాతి స
ద్వరము లొసంగుమయ్య సురవందిత శ్రీవరదా మహాప్రభో. 63

తిరువము బొందలేక తనదేలివదంబడి దెల్పవచ్చిన
న్గురిగలయాకుచేలునికి గొబ్బున సంపదలిచ్చినట్టినీ
వరమదయా ప్రభావములు పద్మభవుండు నెరుంగజాలడి
త్తరిననుగావు మాలివిధధర్మ శ్రీవరదా మహాప్రభో. 64

భీకల రక్షణానుగుణ పెంపువహించు కృపాసముద్ర నా
వేదన నీమనంబెరుగు విశ్వప్రభుండవు సారసాక్ష యీ
బాధలబొందలేక నిను పల్మరుగోరి నుతించివచ్చితి
స్వాదెపరాకుమానినను గావుము శ్రీవరదా మహాప్రభో. 65

నను దిగులొందజేసితివి నాథుడు నీవని నమ్మియుండగా
ఘనమిదెసర్వమున్నెరుగు కారణమూర్తివి నీదయామృతం
బున శుభమొందగావలయు భూమిచరాచరజంతుజాలము
ల్గనుక ప్రియంబొసంగి మరిగావుము శ్రీవరదా మహాప్రభో. 66

చింతనవల్ల నీవలచేతనవర్గము వృద్ధిబొందగా
నంతటనిండియుండి తరుణంబున గోరుఫలంబులన్నియు
న్వింతగనిచ్చి నేలుదువు వేదమునందు వసించునాథ యీ
పంతము నేలబ్రోవ ననుపండిత శ్రీవరదా మహాప్రభో. 67

పండిత నీదయామృతము పానమొసంగి చెలంగజేయుమా
ఖండలసన్నుతాంగ నరకాసురభంగఖగేంద్ర వాహనా
మండలమందు నీసుగుణమార్గప్రభావము లేమిచెప్పుదు
న్కొండిగనయ్యగావునను గోరితి శ్రీవరదా మహాప్రభో. 68

గోరి నుతించితిన్నిగుబకూరిమి నాయెడ జూపి పేర్మియిం
పారనొసంగి సత్ఫలముపాలనజేయుమునాథనాథ నీ
భావములన్ని భూరమణ భక్తపరాయణ దీనరక్షకా
నేరములెంచగా వలదు నిర్మల శ్రీవరదా మహాప్రభో. 69

నిర్మలమైన సచ్చరిత నిర్జరదాత ప్రభోదదాత నీ
ధర్మస్వరూప సాహసముదారగుణాకర మేమిజెప్పుదున్
మర్మమెఱుంగుధీనిధి సమానులు లేనిమహేశయాశ స
త్కర్మము నన్ను బ్రోవ తగుకాంతుడ శ్రీవరదా మహాప్రభో. 70

కాంతుడ నీవెఱుంగుదువు కాలస్వభావము తెల్లగాన నీ
శాంతస్వరూపముల్చెలగ చయ్యనజూచి ముదంబొసంగు వే
దాంతవిశాలసద్గుణ నిధానప్రధానచరిత్రగోత్ర రా
ధాంతమదేల నేలనెరదాతవు శ్రీవరదా మహాప్రభో. 71

దాతయిదేటిటింత నిను ధర్మస్వభావుడనంగ నమ్మి నా
మాతపితానుజాతతులు మార్గమునీవె యటంచునుంటి నీ
భూత దయారసంబు నను బొందగయుండుట నీకిగాదు నా
భూతము నీవె నేలుము ప్రభుండగు శ్రీవరదా మహాప్రభో. 72

ప్రభుడవు యెల్లజీవులకు ప్రాభవమొప్ప విహంగమెక్కి యీ
త్రిభువనముల్చరించిగల రీతులెఱింగి సమస్తజీవులన్
శుభములు బొందజేయుదువు శోభనమూర్తివనాథనాథ స
ద్విభవము లిచ్చి నేలుకొను వేగమె శ్రీవరదా మహాప్రభో. 73

వేగమొసంగు సత్ఫలమువిన్నపము వ్విని సంతసంబునన్
సాగినమస్కరింతును విశాలయశంబులుబొంద నీవు నా
గోగణగోపజాతములు గొల్వనగంబుధరించి గావవే
నీగుణమెన్న నాతరమె నిత్యము శ్రీవరదా మహాప్రభో. 74

నిత్యము నీపదాంబుజము నేనెరనమ్మి చరించువాఁడ నీ
పుత్యవుహారములెల్లను మోదముతోఁ జనఁదొచి నీదుసాం
గత్యప్రతిప్రయోజనము గన్పడసత్ఫలమిచ్చి నేలుమా
సత్యము వేఁడు భక్తకులసన్నుత శ్రీవరదా మహాప్రభో. 75

సన్నుత నీదుసత్కరుణ సంపదలిమ్మనటంచు యిచ్చు నా
విన్నప మాలకించి కడువేడుకగా నను జూచిగావుమా
పన్నగభూషణా ప్రియుఁడ బంధవిమోచనసుందరాన నా
తిన్నగ నేలుమా గొలుతుధీరుఁడ శ్రీవరదా మహాప్రభో. 76

ధీరుఁడు నీవుగాన భువిదేవ నుతించి నతిక్రమించు భూ
భారము దీర్ప వేడిన శుభంబొనగూర్పదలంచి మించి స
ద్భారతమా చరిత్రమున పాలనజేసితివయ్య నేర్పునన్
వారిజనాభ గావు నను వందిత శ్రీవరదా మహాప్రభో. 77

వందిత నీదు పాదముల వాసవుడర్చనజేసి యింపుగా
బొందె సురేంద్రపట్టమును బూని విశాలబవత్ప్రభావము
ల్సొంది యెరుంగనావశమె సంభ్రమలీల దయార్ద్రతంబును
న్బొంది జెలంగ నీవెగతి భూవర శ్రీవరదా మహాప్రభో. 78

భూవర యేమిజెప్పుదును బొందుగ నొక్కలలాముచిల్కకు
న్పావన రామనామమును భక్తిగబెట్టి ముదంబు బిల్చినన్
దేవరవారు సంతసిలి దివ్యపదంబొనగూర్చినట్లు నీ
భావముజేత గావు నను బాలుఁడ శ్రీవరదా మహాప్రభో. 79

బాలునిపెంచతల్లి బహుభంగుల నారసి సత్ప్రియంబునన్
పాలనజేయు నాకరణి భారము నీదెగదా ఫలప్రదా
కాలముమంచిదయ్య నను గావపరాత్పర గోరిదెల్పెదన్
జాలముసేయుటల్లగదు సంభ్రమశ్రీవరదామహాప్రభో. 80
సంభ్రమ మొప్పు నీచరితసారము చాల వినంగ నిత్యమున్
సంభ్రమమబ్బు నీసుగుణసంపద లెంచి నుతించు వారికిన్
సంభ్రమమెచ్చు భోజకులచంద్ర మహాద్భుతమైన నీదయా
సంభ్రమమిచ్చిగావుననుచయ్యనశ్రీవరదామహాప్రభో.81
చయ్యన వచ్చినేలుటకు జాలినమూర్తి వటంచు రుక్మిణీ
నెయ్యమునొక్క బ్రహ్మకులనేర్పరి నీకడబంపె ప్రీతిగా
వియ్యములంది గాచితివి వేల్పులు మెచ్చనునాదునీప్సితం
బియ్యనదానుతింతునిరుపేదను శ్రీవరదామహాప్రభో. 82
పేదనను గ్రహించుటకు పెన్నిధి నీవె ధరాతలంబునన్
మోదితులైన రాధిపులమోఘముగా భువనంబు లేలుట
లీన్నిధు ప్రసాదవైభవము నిత్యము నామెడ ప్రీతిజూపి నీ
వాదముమానిగావు మికవాసవశ్రీవరదామహాప్రభో. 83
వాసవవందితా గొలుచు వారలగాచు యశోవిశాలనీ
భాసురమైన సాహస మపారముజెప్పగ నాదిశేషుడే
వీసముజేయ నేనుపృథివీపతి నీదయగల్గి జెప్పితిన్
దాసుడనయ్య గావుననుదాతవుశ్రీవరదామహాప్రభో. 84
దాతవు గోరువారలకు దండిగ నీప్సితమిచ్చిగాచు సం
జాతములోన నీకెవరు జాలరు పాలనమూర్తి జూడగా

పాతరలాడు నీకరుణ పాత్రునిజేయుము నన్ను నీవు నీ
దాతగుణంబుల న్వరుస దప్పక శ్రీవరదామహాప్రభో. 85
తప్పకనేల గావలయు దాసులతప్పక దండమైనచో
నొప్పగు నీలవర్ణ పదినూరుల దండము బెట్టినట్టి నా
తప్పు క్షమించి మంచిసముదాయఫలంబు లొసంగుమయ్యనీ
విప్పుడె జాలమేలనిక వేడితి శ్రీవరదా మహాప్రభో. 86
వేడినవారికెల్ల మదివింతహితంబు లొసంగి నేల నీ
కీడుమరెవ్వరీభువిని కేళివిలాసభవాద్భుతంబులన్
జూడుప్రధానమై చెలగు చూపరులువ్విళులూరుగాదె నీ
వాడనుగావుమోదమునవర్తిలు శ్రీవరదామహాప్రభో. 87
వర్తిలుశక్తియందు విభవంబగు భూవలయంబులెల్ల నీ
మూర్తిస్వరూపముల్లసని ముద్దులగుమ్మ యొసంగుప్రేమ సం
కీర్తినమోదితా విమలకీర్తి విశాలదయాలవాల నా
ప్రార్థన మాలకించు పరిపాలన శ్రీవరదా మహాప్రభో. 88
పాలనశక్తిగల్గి వరబంగరు మేడలనుండి మేలుగా
చేలముగట్టి గప్పికయి జేసిన భూనగరంబు లుండినన్
చాలభవత్ప్రసాదమను సారమొకింతయు లేక రాజుగా
జాలడు యిమ్ము సత్కరుణసాగర శ్రీవరదామహాప్రభో. 89
సాగరమెల్ల జూడగను చక్కని గట్టుది లేక నిల్చుట
త్మేఘములెల్ల యింద్రునికి మీరిచరించక నుండుటెల్ల నా
మోఘభవత్ప్రతాప గుణమూలముగాదె సుధాకరాననా
వేగమె నన్నుబ్రోవు రఘువీరుడ శ్రీవరదామహాప్రభో. 90

రఘువర వంశవర్ధనుడ రాజుల రాజవిరాళమొందు నీ
సుగుణవిలాస సంపదలు సుందరమైన ముఖారవిందము
ల్నిగమ మెరుంగు సాకలతనేర్పుగ దీర్పుము తాళజాలనే
వగచుచు నెరుంగవేమ పవాడనె శ్రీవరదామహాప్రభో. 91
పగగలవానితమ్ముని కపాటముగా చనువిచ్చి రాజ్యమున్
జగములెరుంగ నిచ్చితివి శంకర మిత్రయిదేటి చిత్రమో
తగుదువు సర్వములోనగి తప్పక నాకలిదీర్చి నేలుమా
నగధర సుందరా విబుధనాయక శ్రీవరదామహాప్రభో. 92
నాయకమైధరాతలమునం గల వారిఫలంబు లిచ్చు సం
ధాయక నాదుసత్క్రియ విధానమెరింగి పరాకుమానినన్
బాయకనుండి సత్కగుణ పాలనజేయుము రాఘవేంద్ర నీ
మాయ మెరుంగనాతరమె మానిత శ్రీవరదామహాప్రభో. 93
మానితసద్గుణాకర రమామణి ధారణ కారణాప్రియం
బూని యొసంగుమా వరము పుణ్యచరిత్ర విచిత్రభూషణా
దానవమర్దనా భువన శంకరి నా మొర నాలకింపుమా
దీన శరణ్యమేలోదవు దేవుడ శ్రీవరదా మహాప్రభో. 94
దేవుడ నీపదాంబుజము దీప్తిశిరంబు భవాబ్ధిదాటగా
నావగు నీకరంబులు ఘనంబగు నక్షయపాత్రమయ్యె నీ
భావము సర్వసంపదలపార మొసంగెడి కామధేనువో
గావు సమస్తప్రాణముల కర్తవు శ్రీవరదామహాప్రభో. 95
కర్తవు జీవులందరికి కామితమిచ్చి చెలంగు తండ్రి నీ
వర్తనమెల్ల నద్భుతము వర్ణనజేయతరంబుగాదు సం

పూర్తిహితంబుచే గలుగు భోగమొసంగుము నన్ను నేలినీ
నర్తనమేల మానుమిక నమ్మితి శ్రీవరదా మహాప్రభో. 96
నమ్మి కిరాతకాంత విపినంబుచరించి ఫలంబులెల్ల దా
నిమ్ముగదెచ్చి ప్రేమముగ నీకొసంగగ మహాముదంబుగా
సమ్మతిచేతవుచ్చుకొని సత్కృపజూపి చెలంగినావు నా
నమ్మికజూచి గావు జగనాధుడ శ్రీవరదా మహాప్రభో. 97
నాధ వరాకుమానుము సనాతనగోత్ర పవిత్ర మిత్ర
బోధనచేత తారకము బొంద వివేకములిచ్చి నామనో
గాధనుగూర్చి సంతసముగల్గి సుఖింపగజేసి వేగ నా
భాధనుమాన్పిగావుముశుభంబుగ శ్రీవరదామహాప్రభో. 98
శుభమగు నీదు పద్యముల జూచి పఠించినవిన్నవారలున్
విభవ మహాకటాక్షమున విశ్వయశంబులబొందియింవుగా
నభమకు స్వర్గభోగము ఘనంబుగ జెందిచరింత్రు దేవకి నా
కభయమొసంగు మోదమునకారణ శ్రీవరదామహాప్రభో.
కారణ నీదయామృతము గల్గి రచించితినాదరింపుమా
గారవ చిల్కబల్కులను గన్గొని ప్రీతిగ నాలకించు శృం
గారము రీతిసాధుగుణగణ్య భవచ్ఛరణంబు నమ్మితిన్
కూరిమినేలు మేలుగనగోచర శ్రీవరదా మహాప్రభో. 100

వరదరాజశతకము
సంపూర్ణము.

రామమోహన ముద్రాక్షరశాల, రాజమండ్రి—1936.

శ్రీకృష్ణలీలాతరఙ్గణి

నారాయణతీర్థప్రణీతము.

(తాత్పర్యసహితము.)

సోదరా!

రసమయాత్మకములు కావ్యములు. రసములు తొమ్మిది. వానికి శృంగారరసము నాయకమణి. దాని మూర్తిత్వమే కృష్ణరూపము. ఆప్రభుని లీలలు వర్ణించిన కవులు చాల తక్కువ. ఈగ్రంథమునందు గ్రంథకర్త భక్తులకు శ్రీకృష్ణజననము, బాల్యచేష్టలు, శైశవక్రీడలు, కాళీయమర్దనము, గోపికా వస్త్రాపహరణము, గోవర్ధనోద్ధరణము, గోపికలకు తత్త్వోపదేశంబు చేయుట, రాసక్రీడలు, రాధాకృష్ణ సంవాదము, గోపికాగీతలు, కంసవధ, భ్రమరగీతలు, రుక్మిణీ కల్యాణము, కృష్ణుఁడు జాంబవతి మొదలగు నష్టభార్యలను పెండ్లాడుట కన్నులకు గట్టినట్లు వర్ణించినాఁడు. నీ వెన్ని పాపంబులు చేసినను తరింపయత్నించు నుపాయము వెదుక వనుమాట కల్ల. కృష్ణనామస్మరణము ముక్తిదాయకమని నీస్నేహితులను నచ్చచెప్పఁ దలంచితివేని కృష్ణలీలాతరంగిణిఁ జూపుము.

వెల రు 0–

గీతగోవిందము

(ఆంధ్రపద్య తాత్పర్యసహితము.)

రసికాగ్రేసరా!

గీతగోవింద మను నీగ్రంథరాజమును రచించిన మహాకవి కృష్ణదాసజయదేవుఁడు. ఇందలి గీతల కెనిమిదేసి పదము లుండుటచే అష్టపదు లన్నారు. త్యాగరాజు, క్షేత్రయ్య, జయదేవుఁడు తెనుఁగునాడులోఁ బుట్టి తెనుఁగుప్రాపకము లేక ద్రావిడదేశమున జీవనంబుల నిలుపుకొని తమ యసాధారణ భక్తిపారవశ్యమున లోకమున దిగంతకీర్తి నందినారు. జయదేవుఁడు శృంగారమున వేదాంతమును మేళవించి నారికేళపాకమున నీయష్టపదుల నష్టకష్టములఁ బడి సారస్వతలోకమున నర్పించినాఁడు. శ్లోకములు రసగుళికలు. పద్యము లాధునికములయ్యు రసవంతములుగ నున్నవి. ఈగీతములను వేణుమూలమున నా బాలగోపాలుఁడే పాడిన రాధవలపు మఱేరీతి నుండునో! జయదేవుని గీతములుత్తరదేశంబుననే ప్రచారములో నున్నవి గాని యాంధ్రదేశమునఁ బ్రచారమున లేవన్న నపవాదను తీర్పుము. మచ్చున కొక్క పద్యము.

శ్లో. కంసారి రపి సంసార వాసనాబద్ధశృంఖలాం ।
రాధా మాధాయ హృదయే తత్యాజ వ్రజసుందరీం ॥

గీ. వరుఁడు సంసారవాసనా ◆ బద్ధశృంఖ
లాకృతిని రాధ నెంచి ము ◆ గ్గాళి వదలి
యమునపొంత నందందు తా ◆ నరసి మదన
నార్తి మాధవుఁ డిట్లు ◆ సారెవెనుచు.

వెల రు 0—8—0